


సీత్రాజు అందంగా ఉండడు. అలాగని అంత వికారంగానూ ఉండడు. పక్కా దగుల్బాజీలా ఉంటాడు. దగుల్బాజీ కుండవలసిన లక్షణాలన్నీ ఉన్నాయి. డబ్బున్న వాడు. పలుకుబడి, పరపతి ఉన్నవాడు. రెండు మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వాడు. నలుగు రైదుగురు ముండల్ని పోషిస్తున్న వాడు. అందుకని దగుల్బాజీ అయినా ఇవన్నీ అతన్ని వరించడంతో సీత్రాజు అందగాడనే చెప్పాలి.

ఒంగోలు గిత్తలా ఉంటాడు. కారు మీద తిరుగుతాడు. సాయంత్రం పై రెక్కాడంటే ఒకటి రెండు పెగ్గుల్ని కాస్త వేసుకుని కాని తిరిగి రాడు. నిత్యం సారి పెళ్ళి కొడుకు. పాలే తాగుతాడు ( ? ) పరమాన్నమే తింటాడు ( ! ) పాపాలే చేస్తాడు. మరందు చేత అతన్ని రాజాగారనడం తప్పదు.

అతన్ని మొదటిసారి నేను మూణ్ణెల్ల క్రితం కోమలాదేవి గారింట్లో చూశాను.

ఆవి డెవరని అడుగుతారా?

ఆవిడ చాలా అందంగా ఉంటుంది. ఖరీదైన కేకులా అతి మెత్తగానూ, తెల్లగానూ ఉంటుంది. నవ్విందంటే ఎదుటి వాడికి కిర్రెక్కి పోతుంది. వలంగా ఉన్నా నాజూగ్గా ఉంటుంది.

నాలుగేళ్ళ క్రితం...

సిటీలో ఆవిడ పేరు మోసిన కంపెనీ సెట్టు. తరవాత తరవాత ఆవిడే కంపెనీ స్థాపించేసి వేలకి వేలు గడించి వాటిని లక్షల్లా మార్చేసింది. అదంతా ఆవిడ ఒళ్ళు విరుపులోను, కంటి చూపులోను ఉందంటారు జనం!

అదంతా ఏమో కాని, ఇప్పు డావిడ అటువంటి కంపెనీ లేవీ నడపట్లేదు. మర్యాదగా బతుకుతూంది. ఇప్పటి స్నేహితుడో సీత్రాజు! కాని, అతడు తన మొగుడంటూ ప్రచారం చేస్తూంది. సీత్రాజు అంతే! కోమలాదేవి లాంటి భార్య లేదం టాడు పది మంది ముందూ. అయితే ఆ ఇద్దరూ కలిసి సిటీ కవతల నాలు గంతస్తుల మేడ లేపుతూ కాంట్రాక్టు నా కిచ్చారు. అదిగో అప్పుడే నే నతన్ని చూశాను.

అరకోటిని అయిదు సెకన్లలో తినేస్తూ కాంట్రాక్టు రేటును అయిదు నిమిషాల్లో ఫైనలు చేసేడంతో అతనెంతో గొప్పవాడని నే నమ్మేశాను కూడా! అయితే నా నమ్మకాన్ని మరింతగా పెంచుతూ అతని అసిస్టెంటు 'కింగ్ కాంగ్' ( వాడి పేరు నాకు తెలీదు! అచ్చు కాంగ్‌లానే ఉన్నాడు ) — "అయ్యగా రంతే! రేటు ఫిక్సు చేసినారంటే దానికి తిరుగు నేదు. మరింటోళ్ళు కాబట్టే బందయ్పో లోనా యాపారమే! బందోల్లోనా యాపారమే ! ఎక్కడి కేది రేటు, ఏది గెంత కమ్మాల, ఏది గెంత రేటుకి తీసుకోవాలన్నది మా అయ్యకి తప్ప, బూపె పంచకమొక్కత్తుంమీద సుంకోపులికే తెలీదు" అన్నాడు. అన్నప్పుడు. నవ్వినప్పుడు వాడి పళ్ళు ఈత ముళ్ళలా బయటికి తోసుకొచ్చాయి. గొంతు ముడి లోలోపలా కదిలింది. కళ్ళెండూ మూసుకు పోయాయి. ముక్కు ముందుకి లేచి వచ్చింది. ఆ వాలకం చూస్తూనే ఎందుకో వీడెప్పుడో తప్పకుండా బతికి చెడ్డవాడే అనిపించింది.

తరవాత నాలుగంతస్తుల మేడ ప్రారంభమయింది. దానికి కావలసిన సామగ్రి అంతా మూడు వారాల్లో తెప్పించేశాం.

అయితే స్థలం చుట్టూ మూడడుగుల ఎత్తున ముందుగా ఒంటి వరసన కాంపౌండ్ వాలు కట్టమన్నాడు సీత్రాజు. అదెందుకు ముందు కట్టమన్నాడో, మా కాంట్రాక్టర్‌గారు దాని కెందుకు కొప్పుకున్నారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. కానీ, రాజుగారు చెప్పారు కాబట్టే మూడడుగుల ఎత్తున గోడ లేచిపోతూంది. అందుకని దగ్గరుండి రెండు బోరింగ్ పైపులు పెట్టి పని చకచకా నడిపిస్తున్నాము.

కట్టబడుతూన్న ఈ కాంపౌండ్‌కు కొద్ది దూరంలో విసిరేసినట్టుగా ఒకటయిదారు ఇళ్ళున్నాయి. వాటిలో ఎవరో మధ్యతరగతి కుటుంబీకులే ఉంటున్నారు. వాళ్ళందరికీ ఉమ్మడిగా ఉన్న బోరింగ్ పాడవడంతో నీటి కొరతను ఇక్కడి నీళ్ళు తీసుకు పోతూ తట్టుకుంటున్నారు. మొదటిరెండు మూడురోజులూ కసిరినా తరవాత తరవాత చూసీ చూడనట్టుగా ఊరుకున్నాను. "పని వేళల్లో రాకండమ్మా" అని బతిమాలుకున్నా, ఆ ఆడంగులు వినిపించుకోక పోవడంతో 'ఇహ ఇంతే' నని నిర్ణయించుకున్నాను.

సాయంత్రం అయ్యేసరికి కూలీలంతా పని ఎత్తికట్టేసి కూలీడబ్బుల కోసం వరుసలో నిలబడే

'ళ్ళు. ఆడకూలీకి పదహారు రూపాయలు, మొక్కాలీకి అయిదు రూపాయలు, చిన్న కూలీకి ఇద్దూపాయలు చెల్లించేవాళ్ళు. సరిగ్గా అదే ప్లేస్‌కి వచ్చేవాడు సీతనాజు, గరేయ్ కొంగతో. 'ఎంత వర కొచ్చిం' దంటూ నన్ను పరామర్శిస్తూ స్థలమంతా చుట్టొచ్చేవాడు. ఈలోపున కొంగగాడు డిక్కీలోని ఈజీచైర్ తీసి వేస్తే కిర్రెక్కి మేము వాళ్ళేసి, పొగ దమ్ములు పీలుస్తూ, ఏదేవో ఎడ్వర్టయిజుమెంట్ ఫిలిమ్‌లోలా 'నా మానసిక ఉల్లాసానికి కారణం ఈ రకం సిగరెట్లే' నన్నట్టుగా పోజిచ్చేవాడు. గంటా గంటన్నరా కూర్చునే వాడు. అంతసేపూ నాకు పని ఉండేది. ఏదో లెక్కలంటూ లెక్కలూ చూసుకొనేవాణ్ణి!

అటువంటి రోజుల్లోనే జరిగిం దిది!

ఆ రోజు —

మామూలుగానే — రోజూ అన్యాయం, అధర్మం, అవినీతి జరుగుతున్నంత మామూలుగానే సీతనాజు గరేయ్ కొంగతోపాటు అగ్గిపెట్టెలాంటి కారులోంచి దిగాడు. దిగీ దిగ్గానే కొంగగాడు సింహాసనం రెడీ చేసేశాడు. సీతనాజు అందులో కూలబడ్డాడు.

సాయంత్రం ఆరు గంట లయింది.

రత్తాలు పొంకంగా, బింకంగా, శాపవశాత్తూ పేదింట్లో పుట్టిన పెద్దింటి పిల్లలా ఉంటుంది. అప్పుడే సొరుగులోంచి తీసిన కొత్త కత్తిలా మెరుస్తూ, అంతలోనే చిరుజల్లుకి రెపరెపలాడిన సరిమెత్తని పూరేకులా జలదరిస్తూ రెండు రకాలుగానూ అది కన్పించడం చిత్రంగా ఉంటుంది. దాంతో మిగతా కూలి జట్టంతా పరాసికాలాడ్డానికి వెనుకాడరా రెందుకో! అలాంటి దాని మీద సీతనాజు గారి కన్ను అరమూతగా పడింది.

కూలీలంతా వెళ్ళిపోయారు. రత్తాలు కూడా వెళ్ళిపోయింది. ఆమెను ఆమడ దూరం వరకూ సాగనంపి తిరిగొచ్చింది సీతనాజు చూపు. నేను స్టాకు సరిచూసుకొంటున్నాను. ఉన్నట్టుండి గరేయ్‌కొంగ "సార్ మంచి పీసండీ! గోవాలో పుట్టవలసిన పంట — ఖర్మ కాలి గొల్లపాలెంలో ఎలిసేసింది. అల్లయ్య నా కెరికే! ఈతకళ్ళు ఈకేసి... 'ఏరా, అన్నా' అంటే 'ఏట్రోరి, బావా' అనే రకం" అన్నాడు.

"రత్తాలొక్కత్తేనా వాడికి?" సీతనాజు రెట్టించాడు.

"ఒక్కత్తే—ఒక్కగా నొక్కత్తే? ఆకాడికీ దాన్ని విసిరేసిన నాణంలా మెరుస్తున్నాడు. సీతనాజు కళ్ళు మెరిశాయి. చంకన బిందె నెత్తుకుని వెళ్ళిపోతున్న ఆమెను—"ఎవరమ్మాయిది" అంటూ సీతనాజు అడ్డం పడినట్టుగా ప్రశ్నించాడు.

"జానకిరావు మాస్టారు లేరండీ? వాళ్ళ అమ్మాయిది."

"సిటీ కింత దూరం రావాలా?"

"తప్పదు గదండీ" అని నవ్వి వెళ్ళిపోయింది."

"సందమామ సందమామే! సిటీ అవతలున్నా సిటీలో ఉన్నా దానెలుగు దాన్దే!" గరేయ్ కొంగ ప్రారంభించాడు. వాడికి మరో పని లేనట్టుంది. కనబడ్డ ప్రతి ఆడదాన్ని నఖశిఖ పర్యంతం పరీక్షించడం, ప్రభువు దృష్టికి తేవడంలాంటి 'తార్పుడు' వ్యవహారమే దినచర్య కాబోలు!

"దీని రేటెంతో తెలుసా?" సీతనాజుగారే అడిగారు కొంగని ఈసారి.

"తెలవదండీ! తెలిస్తే మీ కాడే లుంటాను? నచ్చాది కార్నో పోయి నాగపూర్లో మా అన్నయ్య కాడే ఉందును" అన్నాడు.

"సరుకుని చూసి రేటు చెప్పడం ఆషామాషీ కాదు. దానికంతా పెద్ద సైన్సుంది."


"సెలవివ్వండి." గొంతు ఖాకర్చింది కొంగ.

సీతనాజు దీర్ఘోపన్యాసం ఇవ్వబోతున్నట్లుగా కుర్చీలో సర్దుకు కూర్చున్నాడు. చేతు ప్రేంటినీ ఒకసారి నలుపుకుని, ముఖాన్ని చేతుల్లో ఉంచుకున్నాడు.

సోఫా బెడ్ మీది నాణెం చిరుగుల్లో చిక్కుకున్నట్టుగా చంద్రుడు మబ్బుల్లో సగం నక్కి వెలుగుతున్నాడు.

"పురాణకాలంలో రావణుడికి, కీచకుడికి రేటు గురించి తెలీక నష్టంలో కాలేశారు. సీతమ్మ రేటు తెలీకే రావణుడు చిత్తై పోయాడు. అలాగే పాంచాలి రేటు తెలీకే కీచకుడు ఖర్చు అయిపోయాడు. రేటు మహా కాన్ది! ఎప్పటి కెక్కడ దేని కెంత రేటు పెరుగుతుందో. తగ్గుతుందో ఎవడూ చెప్పలేడు. వైజాగ్‌లో దిగిన ఫారిన్ దొరకి బావుతమదుం దగ్గరి గుంట డాలర్ల మీద, స్టెర్లింగుల మీద దొరుకుతుంది. అదే గుంట అక్కడి రాళ్ళకి అణా పైసల మీద దొరకొచ్చు! అంతా ఇచ్చే వాడి మీద, పుచ్చుకునే దాని మీద ఆధారపడి ఉండచ్చు. కాని నే నన్నా ననుకో. నా వ్యవహారం వేరు. కాసు బంగారాన్ని, కారెట్ల బంగారాన్ని కంసాలోడు చూసీ చూడగానే పోల్చేసినట్టు నే నాడదాన్ని చూస్తే చాలు! ఫిక్స్‌డ్ రేట్ పెట్టేస్తాను. ప్రైమ్‌మినిస్టర్ హోదాలకీ, సీచ్చోడి చేష్టలకీ తకరారుండచ్చేమో కాని, మన రేటుకి తిరుగులేదు.

వారం రోజుల పాటు ఆడదాన్ని లేవనెత్తుకుపోయి హనీమూన్ చేస్తూ హోల్‌సేల్ రేటు నిర్ణయించినా, లేదా రాత్రికి రాత్రి దాన్పొది లేస్తూ రిటైల్ రేటు నిర్ణయించినా నేనే చెయ్యగల్ను! మరిందులో ఆడిటర్లక్కూడా తెలీని రహస్యాలున్నాయి. అమెరికా వెళ్ళి హైక్లాసు ఆడదాన్ని అనుభవించా లన్నా, అయినాపురం వెళ్ళి అప్పులమ్మని అనుభవించా లన్నా నాకు నేనే సాటి! సిటీలు, కంట్రీలు కాదు




కూలబ్బులు చెల్లిస్తున్నాను. అంతా వరుసగా వచ్చి పోతున్నారు. రత్తాలుకి డబ్బు లిస్తుంటే— "ఏ పేరేంటి" అన్న మాట విన్పించి తలెత్తి చూశాను. సీతనాజుగారు రత్తాల్నే ప్రశ్నిస్తున్నారు.

"రత్తాలండి." సమాధానమిచ్చింది.

"ఏ వూరు?"

"గొల్లపాలెం."

"ఏడెనిమిది మైళ్ళుంటుంది సిటీకి. చాలా దూరం నుంచి వస్తున్నా వన్న మాట."

"తప్పదు గదండీ! కూర్చోపోతే కూడుండదుగా" అంది నవ్వుతూ.

సీతనాజు 'అంతే! అంతే!' అన్నట్టుగా తమా నవ్వుతూ మళ్ళీ 'అంతేనా?' అన్నట్టు కొంగవేపు చూశారు. అతన్నాపు నర్తం చేసుకుంటూ "మరి గంతే గదండీ" అంటూ మెలికలు తిరిగిపోయింది కొంగ.

పోషించలేక పోతున్నాడు."

"అయితే వ్యవహారం చాలా ఈజీ అన్న మాట."

"ఈజీ ఏటండీ! ఈజీ కన్నా ఈజీ!అయితే రేటెంతో తెల్దు మరి."

ఆ మాటలకి 'పకాల్న' నవ్వాడు సీతనాజు. నవ్వు కంటిన్యూ కావల్సింది. ఎందుకో ఆగిపోయింది. కారణం—దూరంగా బోరింగ్ వైపు 'కీచు కీచు' మంటూ శబ్దించడమే! విసిరేసినట్టున్న ఆ అయిదిళ్ళలోని మధ్య తరగతి ఆడమని షివరో నీళ్ళు చేదుకొంటోంది.

"ఎవరది?" సీతనాజు వన్నడిగాడు.

"సందమామ!" కొంగ సమాధాన మిచ్చింది వెకిలిగా. మళ్ళీ ఏం తెలీనట్టు ఆకాశం వైపు చూసింది.

నిజమే!

ఆకాశంలో చంద్రుడు స్కై కలర్ సోఫా మీద

ముఖ్యం! ఫిగరెలా ఉంది? దాని ప్రోగ్రెస్ ముందు ముందు ఎలా ఉంటుందన్నది ఆలోచించుకోవాలి. అలాగని పైపైనే చూసి జారిపోతే ఫినిషయి పోతావు. వాళ్ళూ చాలా టెక్నిక్కులు నేర్చేశారు. వెంగుతో అజంతా బొమ్మలా గున్న గుంట చీకట్లో కొచ్చేసరికి వెలిసిపోయిన గుడ్డ బొమ్మలా ఉంటుంది. ముట్టుకుంటే ముసల్ది, పట్టుకుంటే పాదరసం మోస్తరయిపోతుంది. అందుకని కంటితో ఆడదాన్ని కొలవాలంటే మహా కష్టం! దానికి అనుభవం కావాలి! అది లేకే—ఏది? అదిలేకే, ఆ ఆలోచనా, అనుభవం లేకే స్టూడెంటు కుర్రాళ్ళు ఆదరా బాదరా బడిపోయి, దమ్మిడీ గుంటకి పది రూపాయ లంటూ వాళ్ళ రేట్లు పెంచేస్తున్నారు. దాంతో వాళ్ళ ప్రైస్ లిస్టు ఆకాశ న్నంటుకుంటూంది.

'దమ్మిడీ పిల్లా రావే' అంటే 'సీ సీ! తొమ్మిది రూపాయలు—నీ కోసం రూపాయి తగ్గించినా వాకాడికీ' అనంటున్నారు. ఇదంతా సప్లయి డిమేండ్‌ల మీద ఉంటుంది. అదంతా వేరే సైన్సు. ఇంతకీ అసలు సంగతి జానకిరావు మాస్టారమ్మాయి రేటెంతో చెప్పాను కాదు కదా? విను.

ఆ అమ్మాయి ఎలా ఉంది? అందంగా నమ్రతగా ఇరవై ఏళ్ళ పడుచులా ఉంది కాని, ఆ ముఖం లోనికి చూస్తే అరవై ఏళ్ళ ముసల్దిలా కనిపిస్తూంది. దాని క్కారణం ఏమిటని అడగవ్?

వాళ్ళ నాన్న రిటైరయ్యుంటాడు. రిటైరయ్యి పెన్షన్‌తోపాటు క్షయనుకూడా పుచ్చుకుని ఉంటాడు. మేష్టుకదా! ట్యూషన్ తప్పనిసరి! పనీ పాటూ ఉండదు. పెన్షనే తప్ప, పైన పైసా సంపాదనుండదు. అలాంటప్పుడు అలాంటి వాళ్ళు విరిగిన మడత కుర్చీలో కూర్చుని, రోజ వారీ పేపర్లని బట్టీ పట్టేస్తుంటారే తప్ప, అరబ్బీ గుర్రంలా ఎదుక్కొచ్చిన కూతురు పెళ్ళెలా అని, పెళ్ళాం గుండె జబ్బుకి మందేమిటని, పిల్లాడి హైస్కూలు చదువుకి పుస్తకా లెలా కొనాలన్నది ఆలోచించరు. పోనీ ఆలోచిద్దామన్నా తీరని కోరిక ల్లాంటి వ పూర్వాక్కమంటూ ఆలోచించనివ్వ వా పరిస్థితులు. మరా మేష్టు గుడ్డి గుర్రంలా మేస్తూ గుమ్మంలోనే కూచుంటాడు.

క్లాసు పుస్తకాలు, నోటుపుస్తకాలు లేక, స్కూలుకి వెళితే టీచర్సంతా కలిసి కట్టుగా తంతారని హైస్కూలు కెళ్ళే బాబు హారత్తుగా ఆరున్నొక్క రాగాన్నే ఎత్తుకుంటాడుతప్ప, స్కూలుకి వెళ్ళాలని, చదువు కోవాలని ధ్యాస పెంచుకోడు సరికదా గుమ్మటంలా తిని మేస్తుంటాడు.

పోతే పెళ్ళాం గారు—ఆవిడకి గుండె జబ్బే కాని, తిండి జబ్బు లేదు. ముప్పూటలా తిండానికి 'రడీ' అనే రకం!


వీళ్ళందర్నీ. ఇంకా ఇలాంటి వాళ్ళెందర్నో నెట్టుకు రావా లమ్మాయి. ఇరవై ఏళ్ళ వయసు కాబట్టి, పౌరుషం, టై ఫూ, షార్ట్‌హాండూ నేర్చుకోమంటుంది కాబట్టి మంచీ చెడూ తెలుసు. అందుకని తల్లిని బాగు చేయాలని, తండ్రిని పోషించాలని, తమ్ముణ్ణి చదివించాలని అనేకానేక ఆశలు, కోరికలు పెట్టుకోమంటుంది. దాని క్కారణం అడుగవేం? మన పురాణాలూ, శాస్త్రాలూ, ఆఖరికి తెలుగు సినిమాలూ ఆ టైపు లేడీస్‌ను అలాగే తీర్చి దిద్దాయి మరి! ఆ లక్షణాల్ని ఇంజక్టు చేసేశాయి. అందుచేత త్యాగాలని, సెంటిమెంట్లని ఆ కేటగిరీ ఆడాళ్ళు దేనికైనా సిద్ధపడుతూ, చివరికి మానాన్నికూడా అమ్మేసుకుంటారు.

ఆ తమ్ముడికి నోటు పుస్తకాలు కొనిచ్చినా, ఆ తండ్రికి డైలీ పేపర్ విసిరేసినా, ఆ తల్లికి నీ కూతుర్ని పెళ్ళి చేసుకుంటానని చిన్న అబద్ధం చెప్పి, షికారుకి పంపమంటే మూకుమ్మడిగా వాళ్ళంతా కలిసి ఆ అమ్మాయిని అవతలి నుండి పక్కలోనికి తోసేస్తారు. అయినా ఆ పిల్ల 'కరిగే కొవ్వొత్తి పైన కనికారము ఎవ్వరికీ' అంటూ సాడ్‌ఫుల్ సాంగ్ సింగేస్తూనే ఇంతటినీ భరించేస్తూ తోడుగా తొంగుండి పోతుంది.

దీనంతటికీ అయ్యే ఖర్చు పాతికా లేదా ముప్పై! అంటే రేటు అంతకన్నా ఎక్కువ ఉండదు. వీళ్ళనే మధ్యతరగతి జనం అంటారు. ఈ జనంలోకూడా వాళ్ళకి ఉచ్చం నీచం, పరువూ మర్యాదా—ఇవేవీ ఉండవు. పబ్లిగ్గా పది మంది లోనూ నిన్ను కవ్వించేసి కళ్ళతో రమ్మనా రమ్మనొచ్చు, లేదా నువ్వే అంత పనీ చేస్తే పది మంది లోనూ 'చప్' అన్నా రుచి మరిగిందంటే తాటికొండ తాండ్రంటూ పొగుణ్ణా వచ్చు. ఏదైనా వాళ్ళకి చేతినిండా పని, కంటి నిండా నిద్ర, కరువు తీరా మగాడు కావాల్సుంటుంది

పైసా ఇవ్వకపోయినా ప్రాణంతియ్యరు. అందుకని పారిస్ నైటింగేలంటూ నీ కర్థంకాని ఉపమానాన్ని గప్పించీసినా దాని కర్థం కాదు. వీళ్ళ రేటంతా చాలా చీప్! ఉదయాన్నే లేచి పలకరింపు నవ్వు నవ్వి 'ఫలానా వ్యక్తి ఫలానా రకంగా నిన్ను కావాలంటున్నాడు, ఫలానాకాడ ఉంటాట్ట! అక్కడ బూరుగు దూది పరుపులు, బోర్నవిటాలు, బంగారం లాంటి భోజనం ఉంటుం'దని చెప్పు! కిక్కురుమంటే ఒట్టు! అప్పటి కప్పుడే ంగెరుత్తదామంటుంద.

పది పైసల మల్లెచెండుకి, నేల క్లాసు సినిమాకి, పరుపు మీది పడక్కి వీళ్ళంతా పడి పడొస్తారు.




ఇంకా వర్గాలున్నాయి. ఒ యబ్బో! అదంతా వేరే ఫిలాసఫీ!

ఇక రత్తాలు!

తండ్రి కొక్కిర్తి. పైగా తాగుబోతు కూతురు. పొంకంగా, బింకంగా ఉంది. కూలిపిల్ల. దాని కడుపు అదినెట్టుకొస్తూంది తప్ప, తండ్రి దాన్ని పోషించటం లేదు. అందుకల్లే అది తండ్రి మాటని ఖాతరు చెయ్యదు.

కడుపు కోసం కూలి చేస్తూంది. అలాగే కోరిక పుడితే కడుపు చేసుకోనూ వచ్చు. అడ్డూ ఆపూ లేకుండా బరి తెగించినా అడిగే నాథు డ్లేడు దాన్ని. వయసు మీద పడి కుమ్మేస్తుంటే ఆపుకోవటం ఆ జాతి చరిత్రలో లేదు. కావల్సొస్తే కాణ్ణబ్బు లడక్కుండానే కుష్ఠోణ్ణికూడా కౌగిలించేసుకుని కొడుకును కనమూ వచ్చు.

మరందుచేత రత్తాలు జాతక చక్రం అంతా నాకు కంఠోపాఠం! 'దాని జాతకమే కాదు, దాని జాతి జాతకంకూడా ఘడియల్లో తేల్చి పారేగల్ను!

ఆ జాతి మనుషు లందర్నీ అలగా జనం అంటారు. అందుచేత వీళ్ళ రేటు జీరో! ఏంటి జీరో! అంటే సుండుసున్నా! అర్థమయిందా?" అంటూ పడి పడి నవ్వాడు సీతన్రాజు. అందుకు గటేయ్ కొంగకూడా బోర్లపడి నవ్వింది.

బాగా రాత్రయింది.

నా పని నేను చేసుకుపోతూ ఆ ఉపన్యాసం అంతా విన్నాను. విని పూరుకున్నాను. అంతగా మాట్లాడినందుకు అలిసి పోయాడేమో సీతన్రాజు "దాహం" అన్నాడు.

"మంచి తీర్థం సమర్పించుకోవాలి మరి" అని జేబులోంచి క్వార్టర్ విస్కీ బాటిల్ తీసి చేతి కందించింది కొంగ. నీటుగా కొట్టేశాడు సీతన్రాజు.

"ఇక్కడే ఉన్నారా ఇంకా" అనడిగాడు నన్ను. అవునన్నట్టుగా తలూపి, వస్తానని చెప్పి అక్కణ్ణుంచి కదిలాను.

మర్నాడు—

పొద్దు పొడిచింది.

అలాగే రాత్రయింది.

ఆ మర్నాడు మాత్రం—

పొద్దు పొడవకుండానే పొద్దు పొడిచినట్టుంది కారణం? సీతన్రాజుని రత్తాలు చంపేసింది. ★